నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 16, అక్టోబర్ 2023 పేజీలు: 04

# అచ్చంపేటలో హ్యాట్రిక్ విజయం సాధించి

# సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇస్తా

- సీఎం చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారకొండ వెంకటేష్ అక్టోబర్ 15:

అచ్చంపేట నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించి సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కానుక అందిస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, నాగర్ కర్నూల్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం హైదరాబాద్ తెలంగాణ భవన్లో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా మిగతా 2లో..



# ధర్మపురి ప్రజల్లో ఒక్కసారిగా చర్చ

## ఎవరీ నారపాక?

నేటి ఫోకస్ న్యూస్/ధర్మపురి-అక్టోబర్15:

ధర్మపురి అసెంబ్లీ బరిలో భారతీయ జనతా పార్టీ తరపున ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తూ ప్రజల చూపులను ఒక్కసారి తన వైపుకు తిప్పుకున్నారు ఎవరు ఈ నారపాక అశోక్? ఎలాంటి రాజకీయ కుటుంబ నేపథ్యం లేకుండానే రాజకీయాల వైపు అడుగు వేసిన నారపాక అశోక్, అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజల ఆశీర్వాదాల కోసం ధర్మపురి నియోజకవర్గంలో తనదైన ప్రణాళికను రూపొందించుకుంటున్నట్లు నియోజకవర్గ ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు.

**బాల్యం నుంచి రాజకీయాలపై ఆసక్తి..**

తొమ్మిదో తరగతి చదువుతున్నా సమయంలో కెసిఆర్ ప్రసంగాలు విని తెలంగాణ ఉద్యమ ఆవశ్యకతను తెలుసుకొని పూర్వం టిఆర్ఎస్ పార్టీలో చేరి విద్యార్థి ఉద్యమ నాయకుడిగా ప్రయాణం ప్రారంభించి రాజకీయలలోకి అరంగేట్రం చేశారు. 2004 మిగతా 4లో..






# కాంగ్రెస్ ఆధ్వర్యంలో నేషనల్ స్టూడెంట్ దినోత్సవం..

వివరాలు 2

# అక్కారం, ఘణపూర్‌లో కాంగ్రెస్‌కు భారీ ఝలక్

- బీఆర్ఎస్ సంక్షేమ పథకాలే ఆదర్శమంటూ గులాబీ గూటికి పలువురు నేతలు
- కారెక్కిన 50మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు
- సాదరంగా ఆహ్వానించి కండువాలు కప్పిన ఎమ్మెల్యే గువ్వల

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ అక్టోబర్ 15:

అచ్చంపేట మండల పరిధిలోని అక్కారం, ఘణపూర్ గ్రామాలకు చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చిక్కుడు వంశీకృష్ణ వ్యవహార శైలి నచ్చక కాంగ్రెస్ పార్టీనీ వీడి ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ మిగతా 2లో..



# అక్కారం, ఘణపూర్‌లో కాంగ్రెస్‌కి భారీ ఝులక్..



## అచ్చంపేటలో హ్యాట్రిక్ విజయం సాధించి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇస్తా

(మొదటిపేజీ తరువాయి..)

అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు బి-ఫామ్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఎమ్మెల్యే గువ్వల మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాపై నమ్మకం ఉంచి ముచ్చటగా మూడోసారి బీఫామ్ సర్టిఫికెట్ అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ కు అచ్చంపేట లో ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సాధించి కానుకగా అందిస్తానని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో, అచ్చంపేటలో మళ్లీ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు.



(మొదటిపేజీ తరువాయి..)

జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు సమక్షంలో ఆదివారం హైదరాబాద్ పట్టణంలోని తెలంగాణ భవన్ లో ముక్కుమ్మడిగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఇష్క్ చెంది, వేసారి కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చిన వారిని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిఆర్ఎస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోనికి సాధారణంగా ఆహ్వానించారు. గత 60 ఏళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నెట్టివేస్తూ బీడీ భూములుగా మార్చారని బిఆర్ఎస్ పార్టీలో చేరిన ముఖ్య నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. గడచిన 9 నెలలు సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ గ్రామాలు, పల్లెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తున్నామని వారు అన్నారు. ఇలాంటి మంచి మనసున్న నాయకుడిని పెంచుకుంటే అటు రాష్ట్రంలో నియోజకవర్గ అన్ని విధాలుగా బాగుపడుతుందని ఆత్మవిశ్వాసంతో బిఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగిందని తెలిపారు. యువ డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ తో అచ్చంపేట నియోజకవర్గం సాగునీరుతో సస్యశ్యామలం చేస్తారన్నారు. ముచ్చటగా మూడోసారి అచ్చంపేట గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని వారు ముక్తకంఠంతో దిమ్మ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అక్కారం, ఘణపురం ముఖ్య నేతలు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఆధ్వర్యంలో నేషనల్ స్టూడెంట్ దినోత్సవం

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 15:**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద ఎత్తున నేషనల్ స్టూడెంట్స్ దినోత్సవ కార్యక్రమం జరుపుకోవడం జరిగింది. తెలంగాణ విద్యార్థి సౌర్య దివాస్ ర్యాలీ లో నాగర్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ఏఐసీసీ నాగర్ కర్నూల్ జిల్లా అబ్జర్వ్ పివి మోహన్ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో ఎన్టీఆర్ స్టేడియం నుండి పట్టణంలోని ప్రధాన మార్గం వెంట ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుండి నేటి వరకు విద్యార్థులు ఉన్నత చదువులు చదివే నిరుద్యోగులుగా ఉన్నారన్నారు. రాష్ట్రం ఏర్పడితే చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలంగాణ ప్రభుత్వం గొప్పలు చెబుతూ కాలయాపన చేసిందని ఆయన విమర్శించారు. తల్లిదండ్రుల ఆశయాల మేరకు పిల్లలు ఉన్నత చదువులు చదివి కూలి పనులకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా ఉంటూ ఏం చేయాలో దిక్కుతోచక విలువైన ప్రాణాలు పోగొట్టుకున్నారని ఆయన ఆవేదన చెందారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న సీఎం కేసీఆర్ కు ఓటు హక్కు ద్వారా తగిన పాటలు చెప్పి తీరుతారన్నారు. చదువులు చదువుకున్న నిరుద్యోగులు ఎంతోమంది విలువైన ప్రాణాలు పోగొట్టుకున్నరాన్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరి ఆదుకుంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ట్రస్ట్ సభ్యుడు డాక్టర్ చిక్కుడు యశ్వంత్, నియోజకవర్గ ఇన్చార్జి మహబలేశ్వరం, సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి, ఒకటో వార్డు కౌన్సిలర్ గౌరీ శంకర్, బల్మూరు మండల పార్టీ అధ్యక్షుడు మాల్ రెడ్డి వెంకట్ రెడ్డి, నాయకులు నరసయ్య, కుంద మల్లికార్జున్, జైపాల్, కాశన్న యాదవ్, రఘురాం, కొయ్యల శ్రీను, కాజా, పవన్ నాయక్, నరసింహ నాయక్, వినోద్ నాయక్, హరి రాథోడ్, మహబూబ్ అలీ, ఖాదర్, బాబా, రేనయ్య, సంపంగి, రమేష్, చెన్నకేశవులతో పాటు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









# క్రీడలతో మానసికోల్లాసం..



◆ **విద్యుత్ శాఖ డీఈ మధుసూదన్**

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 15:**

పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో దసరా వాలీబాల్ కప్ 2023ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తొర్రూరు పట్టణ విద్యుత్ శాఖ డి. ఈ మధుసూదన్ మాట్లాడుతూ ఆటల వల్ల మానసికంగా దృఢంగా అవుతామని. ఉద్యోగులు పని భారం నుండి ఉపశమనం పొందడం కోసం ఇది ఒక వేదికగా అవ్వడం సంతోషాన్నిచ్చింది. ఉపాధ్యాయులు అందరూ కలిసికట్టుగా ఒక సంఘంగా ఏర్పడి క్రీడల్లో పాల్గొనడంతో పాటు సమైక్యతను చాటుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిథులుగా పట్టణ విద్యుత్ శాఖ డి. ఈ మధుసూదన్, తొర్రూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జిల్లా లక్ష్మీనారాయణ, కొండం జనార్ధన్, నర్సిరెడ్డిశ్రీనివాసరెడ్డి, ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ కమిటీ ప్రెసిడెంట్ నగేష్, జనరల్ సెక్రెటరీ శంకర్, ట్రెజరీ ఫణీంద్ర, గౌరవ అధ్యక్షులు విజయ్ కుమార్ ముఖ్య అతిథులు డి ఈ మధుసూదన్ తొరూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జిల్లా లక్ష్మీనారాయణ, కొండం జనార్ధన్, నర్సిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం

## ఎస్‌జీఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్) అక్టోబర్ 15:**

క్రీడలకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని ఎస్‌జీఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి అన్నారు. గత కొద్దిరోజులుగా పట్టణ కేంద్రంలోని యతి రాజారావు పార్కులో ఎస్‌జీఎఫ్‌ఐ ఆధ్వర్యంలో 67 రాష్ట్రస్థాయి 17, 19 ఏళ్ల బాల, బాలికల రగ్బీ పోటీలు ఆదివారం ముగిసాయి. ఈ పోటీల్లో 10 జిల్లాల క్రీడాకారులు పాల్గొనగా అండర్ 19 బాలుర విభాగంలో నల్గొండ జిల్లా విజేతగా నిలిచింది. రన్నరప్‌గా రంగారెడ్డి స్థానాన్ని నిలుపుకుంది. బాలికల విభాగంలో మహబూబ్ నగర్ విజేతగా నిలవగా, ద్వితీయ స్థానంలో మెదక్ నిలిచింది. అండర్ 17 విభాగంలో విజేతగా నిజామాబాద్ నిలవగా, ద్వితీయ స్థానంలో నల్గొండ నిలిచింది. బాలికల విభాగంలో మహబూబ్ నగర్ నిలవగా, ద్వితీయ స్థానంలో నల్గొండ నిలిచింది. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ.. జిల్లాలో క్రీడల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. క్రీడల అభివృద్ధి లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని నియోజక వర్గాల్లో మినీ స్టేడియంల నిర్మాణం చేస్తుందన్నారు. ఇప్పటికే 50 శాతం స్టేడియాల నిర్మాణం పూర్తి చేసిందన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి క్రీడా పాలసీని తయారు చేయటానికి సీఎం కేసీఆర్ క్యాబినెట్ సబ్ కమిటీని నియమించారని గుర్తు చేశారు. దేశంలోనే అత్యుత్తమ క్రీడా పాలసీని రూపొందిస్తుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో, ఒలింపిక్స్‌లో రాణించిన క్రీడాకారులకు గత ప్రభుత్వాలు నామ మాత్రంగా సహాయ సహకారాలు అందించాయన్నారు. క్రీడాకారులను ప్రోత్సాహిస్తున్నామన్నారు. క్రీడాకారులకు ఉన్నత విద్యలో ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని తెలిపారు. రగ్బీ క్రీడలో రాణిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు వర్తిస్తాయని తెలిపారు. రాష్ట్రంలో ఈ క్రీడకు ఆదరణ పెరిగిందని తెలిపారు. రగ్బీ క్రీడలో జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, క్రీడా కన్వీనర్ చెడుపల్లి ఐలయ్య, రాష్ట్ర పరిశీలకులు యూసఫ్ ఖాన్, రమేష్, శ్రీనివాస్,విజయ్ కుమార్, సునీల్, రెమో శ్రీనివాస్, మాధవి, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# కె.రంగారెడ్డి ఆధ్వర్యంలో బహుమతులు అందజేత

◆ **సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు కె.యాకన్నగౌడ్**

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 15:**

మండలంలోని వెంకటాపురంలో తెలంగాణ సాంప్రదాయాలు సంస్కృతిని భావితరాలకు తెలియజేసేలా వెంకటాపురము గ్రామానికి చెందిన కేతిరెడ్డి రంగారెడ్డి, కుమారుడు మధుకర్ రెడ్డి సహకారంతో వెంకటాపురము సేవా ట్రస్ట్ వ్యవ స్థాపకులు కొండ యాకన్నగౌడ్ ఆధ్వర్యం లో ఎంగిలి పూల మొదటి రోజు బతుకమ్మ పండుగ రోజున ఆరు ఉత్తమ నగదు బహుమతులు రంగారెడ్డి చేతుల మీదుగా గెలుపొందిన మహిళల కు నగదు బహుమతులు అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండ యాకన్నగౌడ్, మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం వెంకటాపురము గ్రామంలో సేవా ట్రస్ట్ ద్వార బతుకమ్మ పోటీలు నిర్వహించడం జరుగుతుందని మహిళలు,యువతులు, చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆడుతూ, పాడుతూ.,బతుకమ్మ ల చుట్టు చిన్న,పెద్ద తేడా లేకుండ నృత్యం చేస్తూ సంబరాలు చేశారు.వెంకటాపురము గ్రామము లో రంగారెడ్డి సహకారం తో ఎన్నో సేవా కార్యక్రమాలు ట్రస్టు ద్వార చేస్తున్నందుకు రంగారెడ్డి దంపతుల కు సేవా ట్రస్ట్ వ్యవ స్థాపకుడు కొండ యాకన్నగౌడ్ ను శాలువ తో సన్మానం చేయడం జరిగింది.సేవా ట్రస్ట్ కు రంగారెడ్డి సహాయ, సహకారాలు ఎల్లప్పుడు కొనసాగాలని కోరుకుంటూ.,గ్రామ ప్రజల తరఫున,ట్రస్ట్ తరఫున ధన్య వాదములు తెలియ జేయడం జరిగింది.కార్యక్రమం లో వెంకటాపురం గ్రామ మహిళలు,గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్య లో తదితరులు,పాల్గొన్నారు.



# నాటుసారాతో పట్టుబడ్డ యువకుడు

◆ కేసు నమోదు, బైక్ సీజ్

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)**

**చారగొండ వెంకటేష్ అక్టోబర్ 15:**

నాటు సారాను గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా తరలిస్తున్న ఓ యువకుడుని ఎక్సైజ్ శాఖ అధికారులు అదుపులోకి తీసుకొని కేక్ చేయడం జరిగిందని సీఐ కృష్ణయ్య తెలిపాడు. ఆదివారం అచ్చంపేట మండలం పరిధిలోని సూర్య తండా నుండి మన్ననూరు గ్రామానికి తరలిస్తుండగా తౌర్య అనే యువకుడు తన ద్విచక్ర వాహనంపై 24 లీటర్లు నాటుసాలను తరలిస్తుండగా



పట్టుపట్టారని ఎక్సైజ్ శాఖ సిఐ తెలిపాడు. ఆదివారం రూట్ వ్యాచ్ నిర్వహిస్తుండగా పట్టుబడ్డారని సీఐ కృష్ణయ్య తెలిపారు. సూర్యపై కేసు నమోదు చేసి ద్విచక్రవాహనాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు బాలరాజ్, సతీష్ కుమార్, సిబ్బంది ఆంజనేయులు, ఉషా, రాణి పాల్గొన్నారు.

# ధర్మపురి ప్రజలలో (బీజేపీలో) ఒక్కసారిగా చర్చ

(మొదటిపేజీ తరువాయి..)

నుండి 2009 వరకు ప్రస్తుత ధర్మపురి (పాత బుగ్గారం) నియోజకవర్గంలో ఉద్యమ కార్యక్రమాలలో చాల చురుకుగా పాల్గొని తనదైన ముద్ర వేసుకున్నారు.

2009 సంవత్సరంలో నియోజక వర్గాల పునర్విభజన జరిగాక జగిత్యాల నియోజకవర్గంలో టీ.ఆర్.యస్ విద్యార్థి విభాగం జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జిగా నియమితులై విద్యార్థి, యువకులను తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం చేసి ఉద్యమాన్ని జగిత్యాల గడ్డపై ఉరకలేతించారు.

2010లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి స్వరాష్ట్ర సాధన కోసం ముందుకు వెళుతూన్న సమయంలో 2011 సంవత్సరంలో అప్పటి తెలుగు దేశం పార్టీ నాయకుడు రేవంత్ రెడ్డి అహంకారపూరి తంగా తెలంగాణ ఉద్యమాన్ని, ఉద్యమకారులను అవమానించేలా కరీంనగర్ సర్కస్ గ్రౌండ్ వేదికగా మాట్లాడుతుంటే ఆవేశం కట్టలు తెంచుకొని ఉగ్రరూపంతో తెలుగుదేశం పార్టీ మీటింగ్‌లోకి వెళ్లి రేవంత్ రెడ్డిని అడ్డుకున్న ఉద్యమనాయకుడు నారపాక అశోక్, నిరంతరం ఉద్యమంలో పాల్గొంటున్న అశోక్ పైన 23 అక్రమ కేసులు బనాయించడంతో జైలు జీవితం కూడా చూడాల్సి వచ్చింది. తెలంగాణ సాధించే వరకు అప్పటి జగిత్యాల డివిజన్ ప్రస్తుత జగిత్యాల జిల్లాలో తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతంగా నడపడంలో నారపాక అశోక్ పాత్ర కీలకం.



**భంగపాటు తప్పలేదు..**

తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకునిగా ఎన్నో పోరాటాలు చేసి అనేక పదవులు అలంకరించినప్పటికీ, ఉద్యమ నాయకునిగా సరైన గుర్తింపు లభించలేదు. తెలంగాణ వచ్చాక 2014 నుండి 2021 వరకు దొరల పాలనలో చాలా వివక్షకు గురిఅవుతు తెరాస లో అనేక అవమానాలు భరిస్తూ, 2021లో తెరాస పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి ఈటలతో పాటు బీజేపీలో చేరడం జరిగింది.

**అశోక్ రాకతో ధర్మపురి కమలదళంలో జోష్..**

ఉద్యమ అనుభవం, యువ నాయకుడు అవ్వడం ధర్మపురి మండలం నాగారం గ్రామంలో జన్మించిన వ్యక్తిగా స్థానికుడిగా ధర్మపురి మండలం తో పాటు బుగ్గారం, వెల్గటూర్, గొల్లపెల్లి, పెగడపెల్లి, ఎండపెల్లి, ధర్మారం మండలలో విద్యార్థి, యువకులతో సస్సంబంధాలు, తన సామజిక వర్గం (మాదిగ)లో పట్టు ఉండటం, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున బంధుత్వాలు ఉండడం నారపాక అశోక్ కు వ్యక్తిగతంగా సానుకూల అంశం, ధర్మపురి నియోజకవర్గంలో ఎస్సీ ల ఓట్లు సుమారు 55 వేల నుండి 60 వేల ఓట్లు ఉండడం. మొదటినుండే దళితులకు జరుగుతున్న అన్యాయాలపై పలుమార్లు గళం ఎత్తడం, దళితులను మేల్కొల్పడం, మాదిగల ఐక్యత కోసం మాదిగ జన సంక్షేమ సంఘము ఏర్పాటు చేసి అనేక కార్యక్రమాలతో ధర్మపురి నియోజకవర్గంలో తనదైన మార్క్ ఏర్పరచుకున్నారు. ఇదే కాకుండా ఈటల రాజేందర్ కు మొదటినుండే సన్నిహితుడు కావడం నియోజకవర్గంలో సుమారు 45 వేలకు పైగా ముదిరాజ్ ఓట్లు ఉండడం ప్లస్ పాయింట్ గా బీజేపీ భావిస్తోంది. సమగ్ర సర్వేల తర్వాత అన్ని అంశాలను క్రోడీకరించుకొని బిజెపి జాతీయ, రాష్ట్ర నాయకత్వం ధర్మపురి అసెంబ్లీ టికెట్ నారపాక అశోక్ కు కేటాయించాలని భావిస్తున్నట్లు సమాచారం.

**సేవలో ముందంజ..**

కరోనా సమయంలో జగిత్యాల జిల్లాలో నేనున్నాను ఫౌండేషన్ ద్వారా అనేక సహాయ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకుంటున్నారు. నేనున్నాను ఫౌండేషన్ స్థాపించి, నేనున్నాను ఫౌండేషన్ ఛైర్మెన్ గా ప్రతి సంవత్సరం జగిత్యాల జిల్లాలో ప్రత్యేకంగా, ధర్మపురి నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్ లు, పరీక్ష పాడ్స్ తోపాటు విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియలు, పదోవతరగతి విద్యార్థలకు ప్రత్యేక తరగతుల టైం లో ఉదయం బ్రేక్ ఫాస్ట్ తదితర కార్యక్రమాలు నేనున్నాను ఫౌండేషన్ తరపున నేటికీ కార్యాక్రమాలు కొనసాగించడంతో నియోజకవర్గ ప్రజలతో విడదీయలేని ప్రత్యేక బంధాన్ని కొనసాగిస్తూ ధర్మపురి నియోజకవర్గ ప్రజల నోట్లో నాలుకలా ఉంటున్నట్లు ప్రజలు జోరుగా చర్చిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## పంచలోహ కన్యకా పరమేశ్వరి విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు

- **ఆర్యవైశ్యుల కుల దేవత ఊరేగింపు**

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)- చారకొండ వెంకటేష్ అక్టోబర్ 15:**

ఆర్యవైశ్యుల కుల దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి పంచలోహ విగ్రహాన్ని ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి పాలభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచలోహ విగ్రహాన్ని దాతలు ఆర్థిక సాయంతో తిరుపతిలో తయారు చేయించినట్లు ఆర్యవైశ్య మహిళా విభాగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాపిశెట్టి భాగ్యలక్ష్మి, శ్యాంసుందర్ తెలిపారు. ఈ విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేయించి నవరాత్రుల పర్వదిన సందర్భంగా అమరేశ్వర ఆలయంలో దుర్గాదేవి మాత విగ్రహం పక్కనే పూజలు అందుకొని నవరాత్రుల అనంతరం వాసవి భవన్ కు పంపిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య మహాసభ రీజనల్ చైర్మన్ జూలూరు సత్యనారాయణ, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు సంబు వెంకటరమణ, మాజీ వైస్ ఎంపీపీ శంభు శోభ, జూలూరు పద్మ, హైదరాబాద్‌లో ఉన్నటువంటి అమ్రాబాద్ చెందిన ఆర్యవైశ్య భక్తులు, విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు శ్యాంసుందర్ దంపతులు, అమ్రాబాద్ టౌన్ ఆర్యవైశ్యులు దంపతులతో ఈ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ గంగిశెట్టి నాగరాజు తెలిపారు. తదుపరి అన్నదాన కార్యక్రమం భక్తులకు ఏర్పాటు చేశారు.



## ఆర్టీసీ ఉద్యోగులకు అండగా నిలుస్తాం

- **తొర్రూరు డిపో మేనేజర్ పరిమళ**

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 15:**

ఆర్టీసీ ఉద్యోగులకు అండగా నిలుస్తామని తొర్రూరు డిపో మేనేజర్ పరిమళ తెలిపారు. తొర్రూర్ డిపో కండక్టర్ సోమ్లా నాయక్ అనారోగ్యంతో తాజాగా మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పట్టణ కేంద్రంలో డిఎం పరిమళ పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి వారికి ఇరవై వేల ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ.. కండక్టర్లు డ్రైవర్ల సహకారంతో తొర్రూర్ డిపోను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సంస్థ లాభాల్లో నడవడానికి వారి కృషి ఎంతో ఉందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా ఇకపై సంస్థ లాభనష్టాలు, సంస్థ ఆదాయంతో నిమిత్తం లేకుండానే ఉద్యోగుల బాగోగులకు ప్రభుత్వం నుంచి భరోసా లభించనుందని తెలిపారు. కార్యక్రమంలో ఏడీసీ మల్లికార్జున్, బానోతు నారాయణ, జిలుకర యాదగిరి, ఆర్టీసీ సిబ్బంది జి.రమేష్, పుల్లయ్య, సిహెచ్ స్వామి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## అవినీతి బీఆర్ఎస్ వద్దు.. కాంగ్రెస్ ముద్దు

- **బీకే లక్ష్మాపూర్ తండాలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు**

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారగొండ వెంకటేష్ అక్టోబర్ 15:**

ఈ అవినీతి అక్రమాల బిఆర్ఎస్ పార్టీ మాకొద్దు, ప్రజలను హక్కుల చేర్చుకునే పార్టీ మాకు ముద్దు అంటూ అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం బికె లక్ష్మాపూర్ తండాలో ఆదివారం రాత్రి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు దాదాపు 150 మందికి పైగా అచ్చంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.... రానున్న ఎన్నికల్లో నల్లమల్ల ముద్దుబిడ్డ స్థానిక మంచి మనసున్న నాయకుడు కాంగ్రెస్ పార్టీ నూతన అభ్యర్థిగా ఎన్నికైన డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మార్గం వైపే మేము ఉంటాం అంటూ ముందుకు నడిచారు. ఎమ్మెల్యేగా గెలిపించకూడవే మా ప్రధాన ఏకైక లక్ష్యమని తెలిపారు. అనంతరం వంశీకృష్ణ మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ గడచిన తొమ్మిది ఏళ్లలో కాలయాపన చేశారన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి కర్రు తీసి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చే 45 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అటువంటి హామీలు, డిక్లరేషన్ మరియు ఆరు గ్యారెంటీ పథకాల్లోని అన్ని అంశాలను కాంగ్రెస్ పార్టీ నెరవేర పోతుందన్నారు. ప్రజల అభ్యున్నతి కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజానీకం ఎదురుచూస్తుందని తెలిపారు. వలసవాది అయిన గువ్వల బాలరాజులు ఈ ప్రాంతం నుంచి పంపించేందుకు మరి ఎన్ని రోజులు లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య శ్రేణులు, బికె లక్ష్మాపూర్ తండా వాసులు వందలాదిగా పాల్గొన్నారు.

